నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శుక్రవారం 27 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 27, 2023
SANGAREDDY
పేజీలు : 12
PAGES



హైదరాబాద్‌లో మంత్రి హరీశ్ రావు సమక్షంలో సీఎం కేసీఆర్‌ను కలిసిన శంకర్ యాదవ్, పటాన్‌చెరు బీఆర్ఎస్ నాయకులు

# పటాన్‌చెరులో బీజేపీకి ఝలక్

**పటాన్‌చెరులో బీజేపీకి ఝలక్** ఇస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం హైదరాబాద్‌లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ సమక్షంలో శంకర్‌యాదవ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అజేయశక్తి అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు, కుట్రలు చేసినా హ్యాట్రిక్ విజయం తమదే అని పేర్కొన్నారు. శంకర్‌యాదవ్ వంటి ప్రజాకర్షణ కలిగిన నాయకుడు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీకి మేలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధే పటాన్‌చెరులో అఖండ విజయాన్ని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

*-పటాన్‌చెరు, అక్టోబర్ 26*

సెంటర్ స్ప్రెడ్‌లో..

- మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ బీఆర్ఎస్‌లో చేరిక
- బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- శంకర్‌యాదవ్ రాకతో పటాన్‌చెరులో అజేయశక్తిగా బీఆర్ఎస్
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధే అఖండ విజయాన్ని అందిస్తుంది
- మంత్రులు హరీశ్‌రావు, మహమూద్
- శంకర్‌యాదవ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రులు
- సీఎం కేసీఆర్‌ను కలిసిన శంకర్‌యాదవ్, మెట్టు కుమార్‌యాదవ్

పటాన్‌చెరు ఎన్నికల ప్రచార రథాలకు జెండాఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి





అందోల్ : జోగిపేటలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ తో శవయాత్ర నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, హాజరైన ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, ఎన్నికల ఇన్‌చార్జి ఫరూఖ్‌హుస్సేన్

# కాంగ్రెస్‌పై కన్నెర్ర

**సంక్షేమ పథకాలను అడ్డుకోవడానికి** కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నదని ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ శ్రేణులు ధ్వజమెత్తారు. గురువారం సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ధర్నాలు, నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ రైతుబంధు అందిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పథకాన్ని నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. రైతుల నోట్లో మట్టి కొట్టే కుట్ర ఆ పార్టీ చేస్తున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తుంటే, కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కర్ణాటకలో వ్యవసాయానికి కరెంట్ సరఫరా చేయకపోవడంతో రైతులు రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారన్నారు.రైతుబంధు నిలిపివేసే కుట్రచేస్తున్న కాంగ్రెస్‌కు శాసనసభ ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

*-అందోల్, అక్టోబర్ 26*

- భగ్గుమన్న రైతులోకం
- పలు ప్రాంతాల్లో పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ధర్నాలు, నిరసనలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు కాంత్రికిరణ్, మాణిక్‌రావు, మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- రైతుబంధుపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదుపై ఆగ్రహావేశాలు
- రైతు వ్యతిరేక చర్య అని అభివర్ణన
- కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు ఖతమే అని వెల్లడి
- కర్ణాటకలో వ్యవసాయానికి కరెంట్ ఇవ్వకపోవడంతో రైతులు ధర్నా చేస్తున్నారన్న నేతలు

8

రైతుబంధు పథకాన్ని నిలిపేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్

# స్థానికుడిని.. ఆశీర్వదించండి

- 24 గంటలు అందుబాటులో ఉండి మీకు సేవచేస్తా
- జహీరాబాద్ మండలంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రచారం
- పాల్గొన్న దేవీప్రసాద్‌రావు, తన్వీర్, శివకుమార్

8

*జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు*



7

# గడపగడపకూ బీఆర్ఎస్

- సిద్ధి వినాయకుడి ఆశీస్సులతో జనంలోకి..
- ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాం.. ఇంకా అభివృద్ధి చేసుకుందాం
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- పటాన్‌చెరులో ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే